మార్కెట్ విలువ పెంచకుండా చూడండి

విశాలాంధ్ర - భీమిలి: జనవరి 2025 నుండి రాష్ట్ర ప్రభుత్వం భూముల మార్కెట్ విలువ పెంచే నేపథ్యంలో భీమిలి సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఇప్పటికీ మార్కెట్ విలువ బాగా పెరిగినందున అవకాశం ఉన్నంతవరకు మార్కెట్ విలువ పెంచకుండా చూడాలని జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు భీమిలి సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రాన్ని అందించారు.

చిన్న, సన్నకారు రైతులకు మేలు జరిగే విదంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగనబంద సర్పంచ్ గాడు వెంకట నారాయణ, నీలాపు సూర్యనారాయణ పాల్గొన్నారు.

బీచ్ కోతకు శాశ్వత పరిష్కారం

రోడ్ల విస్తరణతో భీమిలికి మహర్దశ
భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాలాంధ్ర - సాగర్‌నగర్: భీమిలి బీచ్ కోతకు గురి కాకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. వర్షాల కారణంగా కోతకు గురైన బీచ్ ప్రాంతాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్, ఆర్ అండ్ బి ఇంజనీర్ సహా సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేస్తామని, అనుభవజ్ఞుల సలహాల మేరకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు 2026 జూన్ నాటికి అందుబాటులోకి రానుండడంతో భీమిలి బీచ్ మీదుగా ప్రయాణించే వారికి ఆహ్లాదం కలిగించేలా బీచ్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. సాధారణ వర్షమొచ్చినా భీమిలి బీచ్ కోతకు గురి కావడం వల్ల స్థానికులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. భీమిలిలోని మెయిన్ రోడ్డు, బీచ్ రోడ్డు, నరసింహస్వామి ఆలయం రోడ్డు విస్తరణతో ఆ ప్రాంత ముఖ చిత్రమే మారిపోతుందని గంటా చెప్పారు.

విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి వివిధ రూపాల్లో తగిన నష్ట పరిహారాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. రోడ్లు విశాలంగా ఉన్న ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని అందించే టూరిజాన్ని అభివృద్ధి చేస్తున్నామని, దేశంలోనే ఉత్తమ పాలసీని తీసుకు వచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. అన్నవరం గ్రామం వద్ద ప్రతిష్ఠాత్మకమైన ఒబెరాయ్, మే ఫెయిర్, తాజ్ గ్రూపులకు చెందిన రిసార్ట్స్ రానున్నాయని వెల్లడించారు. భీమిలిలో కొత్తగా నిర్మిస్తున్న జీవీఎంసీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీఓ

కె.సంగీత్ మాధుర్, ఏసీపీ రామకృష్ణ, కూటమి నాయకులు గాదు అప్పలనాయుడు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, కె.రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద రుషికొండ స్వర్ణభారతి నగర్‌లో అసంపూర్తిగా ఉన్న కళ్యాణ మండపాన్ని తొందర్లోనే పూర్తి చేస్తామని గంటా చెప్పారు. 2014 -19లో మంత్రిగా ఉన్నప్పుడు రూ.40 లక్షల జీవీఎంసీ నిధులు, కంభంపాటి హరిబాబు, మోపిదేవి వెంకటరమణల ఎంపీ నిధుల నుంచి రూ.60 లక్షలతో కళ్యాణ మండపాన్ని మొదలు పెట్టి, 80 శాతం పనులను పూర్తి చేశామన్నారు. గడిచిన అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వం దీన్ని పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, చెట్టుపల్లి గోపీ, శాఖారి శ్రీనివాస్, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల బాధితులలో యువతే అధికం

విశాలాంధ్ర - మధురవాడ: దేశంలో ఏటా 4.5 లక్షల రహదారి ప్రమాదాలు జరుగుతుండగా వాటిలో మరణిస్తున్న వారిలో అధిక శాతం మంది 18-25 సంవత్సరాల మధ్య యువత ఉంటున్నారని దీనికి మితిమీరిన వేగం ప్రధాన కారణం అని రహదారి భద్రతపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన అవగాహన సదుస్సులో నిపుణులు పేర్కొన్నారు. కె.జి.హెచ్‌కు చెందిన ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజూరీ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె.అనిల్ కుమార్, మెడీకవర్ ఆసుపత్రి క్రిటికల్ కేర్ విభాగం అధిపతి డాక్టర్ మోహన్ మహరాజ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. 60 శాతం ప్రమాదాలకు కారణం అతి వేగమేనని వారు పేర్కొన్నారు. రహదారి ప్రమాదాల వల్ల కుటుంబంతో పాటు సమాజంపై, దేశంపై ప్రభావం పడుతోందన్నారు. అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ జరిపిన అధ్యయం ప్రకారం వాహన చోదకుడితో పాటు వెనక ఉన్న వారు హెల్మెట్ ధరించక పోవడం వల్ల 40 శాతం మంది తీవ్ర గాయాలకు గురవుతున్నారని వారు తెలిపారు. హెల్మెట్ ధరించక పోవడం వల్ల రహదారి ప్రమాదంలో తలకు గాయాలు కావడం బాధితులు కోలుకోలేక పోవడం జరుగుతుందని వారు తెలిపారు. రహదారి ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసరం అనుకుంటే తప్ప బాధితులను అంబులెన్స్ వచ్చే వరకు కదప కూడదని, వెన్నెముక జాగ్రత్తగా ఉండే విధంగా వ్యవహరించాలని, బాధితులకు ధైర్యం చెబుతూ కంగారు పడకుండా చూడాలని వారు సూచిం చారు. గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ రహదారిపై ప్రయాణించే వారు బాధ్యతతో చట్టాలను గౌరవిస్తు గమ్యానికి సురక్షితంగా చేరాలని సూచించారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ బాలాకుమార్, గీతం సెక్యూరిటీ డైరెక్టర్ బిక్రమ్ పట్నాయక్, గీతం సెక్యూరిటీ హెడ్ రామాజ నాయులు, గీతం వివిధ విభాగాలకు చెందిన ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓఎస్‌జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - ఆనందపురం: తలసేమియా చిన్నారుల కొరకు తమ వంతు బాధ్యతగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించామని

ఓఎస్‌జీ ఫౌండేషన్ అధినేత శివ దలాయి తెలిపారు. మంగళవారం ఆనందపురం మండలంలో పెద్దిపాలెం వద్ద 45వ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చామని స్థానిక అనిల్ నీరుకొండ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 20 మంది దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని ఫౌండర్ శివ తెలిపారు.

నేత్ర పర్వంగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని

సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలో వేదికపై అధీష్టింపజేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు.

ఉక్కు ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి: సీపీఐ

విశాలాంధ్ర - పెదగంట్యాడ: విశాఖ ఉక్కు ఉద్యోగులకు, ఒప్పంద కార్మికులకు బకాయిలుగా ఉన్న గత మూడు నెలల జీతాలు తక్షణమే చెల్లించాలని గాజువాక నియోజక వర్గ సీపీఐ సమితి ఉక్కు యాజమాన్యాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం పెదగంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్‌లో పి.దుర్గారావు అధ్యక్షతన సీపీఐ గాజువాక నియోజక వర్గ సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఉక్కు యాజమాన్యం గత మూడు నెలలుగా ఉక్కు ఉద్యోగులకు, ఒప్పంద కార్మికులకు జీతాలు చెల్లించడం లేదని, జీతాలు సకాలంలో చెల్లించక పోవడంతో కార్మిక వర్గం తీవ్ర ఇక్కట్లకు గురవుతుందని అన్నారు. తక్షణమే ఉక్కు యాజమాన్యం స్పందించి ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఐ శత వసంతాల ప్రారంభం సందర్భంగా విశాఖ నగరంలోని బీచ్ రోడ్డు అల్లూరి విగ్రహం నుంచి ఆర్కే బీచ్ వరకు రెడ్ షర్ట్ వాలంటీర్‌లతో కవాతు నిర్వహిస్తు న్నామని, ఈ కవాతులో సిపిఐ కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు జి.ఆనంద్, కె.అచ్యుతరావు, పల్లెటీ పోలయ్య, కె.పోతన్న, అప్పారీ విష్ణుమూర్తి, కె.మాధవరావు, సోమేష్, పిల్లా సూర్య పద్మ పాల్గొన్నారు.

ఎంపీ సీఎం రమేష్‌కు ముమ్మన అభినందనలు

విశాలాంధ్ర - పెందుర్తి: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జమిలి ఎన్నికల బిల్లు కమిటీలో సభ్యునిగా నియమితులైన అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్‌కు, బీజేపీ సీనియర్ నాయకులు జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు అభినందనలు తెలియజేశారు. మంగళవారం అనకాపల్లి బీజేపీ కార్యాలయంలో ఎంపీ సీఎం రమేష్‌ను కలిసిన ముమ్మన, ఆయన్ను శాలువాతో

సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జమిలి ఎన్నికల బిల్లు కమిటీలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌కు స్థానం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, లోక్ సభ స్పీకర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బీజేపీ మండల అధ్యక్షులు చిట్టిబోయిన శంకర్, పెందుర్తి యువమోర్చా అధ్యక్షులు శ్రీకాంత్, గురునాథం, చిక్కాల సతీష్, కాళ్ల సురేష్, పిడివి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలపై 27న వైసీపీ నిరసనలు

పోస్టర్ ఆవిష్కరణలో విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: కరెం టు చార్జీలు పెంపుపై వైసీపీ పోరుబాట పోస్టర్ విడుదల చేసింది. మంగళవారం ఉదయం పార్టీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్య నాయకులు పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ పెరిగిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా 27వ తేదీన నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలో బిల్లులపై జమిలి ఎన్నికలపై మేము అధికారపక్షం కాదు ప్రతిపక్షం కాదు మేము న్యూట్రల్‌గా ఉన్నామ న్నారు. రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యమని తాము మొదటి

నుండి చెప్తున్నామన్నారు. మాజీ మంత్రి, విశాఖ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పిలుపుమేరకు ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపడుతున్నామన్నారు.

ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీల రూపాయి కూడా పెంచమని హామీ ఇచ్చారని, అధికా రంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 15 వేలకు కోట్లకు పైగా భారాన్ని మోపారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, కుంభ రవిబాబు, వండుల రవీంద్రబాబు, శాసన సభ్యులు రేగం ముత్య లింగం, మాజీ పార్లమెంట్ సభ్యులు జి.మాధవి, మాజీ శాసన సభ్యులు కరణం ధర్మ శ్రీ, వాసుపల్లి గణేష్ కుమార్, కంబాల జోగులు, మళ్ళ విజయ ప్రసాద్, అన్నం రెడ్డి అదీప్ రాజ్, తిప్పల నాగిరెడ్డి, తైనాల విజయ్ కుమార్, తిప్పల గురు మూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య, చెంగల వెంకటరావు, శోభ హైమావతి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, పార్టీ కార్యాలయ పర్యవేక్షులు రవి రెడ్డి, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

నేటి నుంచి సంజ, అప్నోకా ఉత్సవ్ ఎన్.హెచ్.జి. మేళా

- జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో 'న్యూ మిషనర్ ఫర్ అర్బన్ ప్రాపర్టీ అలివియేషన్' పేరట సంజ: ఉత్సవ్ అప్నోకా ఉత్సవ్ ఎస్.హెచ్.జి. మేళాను 2024 ఉత్సవాలను విశాఖపట్నం ఎం.వి.పి. కాలనీలోని ఏ.ఎస్. రాజా కాలేజీ గ్రౌండ్లో జీవీఎంసీ మరియు మెప్మా ఆధ్వర్యంలో డిసెంబర్ 25 సాయంత్రం గంటలు 4:30 ప్రారంబించడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మంగళవారం తెలిపారు. ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా ఈ ఉత్సవ్ ఎస్.హెచ్.జి. మేళా స్వయం సహాయక సంఘాలతో తెలియపరిచేందుకు పలు స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ మేళా ప్రజలకు ఇప్పటికే ఆటోలు, ఫ్లెక్సీలు ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ మేళ డిసెంబర్ 25 నుండి 29 వరకు (5 రోజులు) నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఈ ఎస్.హెచ్.జి. మేళాను తప్పకుండా సందర్శించి ఆనందించాలని, స్వయం సహాయక సంఘ సభ్యుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించాలని కమీషనర్ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు,

ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నగర మేయర్, డిప్యూటీ మేయర్లు, జీవీఎంసీ ఫోర్ లీడర్లు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొంటారని కమిషనర్ తెలిపారు.

భాస్కర్ విద్యానికేతన్‌లో క్రిస్టమస్ వేడుకలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ స్కూల్ నందు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యేస్తు క్రీస్తు జననం, క్రీస్తు పూర్వం, క్రీస్తు శకంల ఆవిర్భావం గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యేసు ప్రభువు, మేరీ మాత, గాబ్రియేలు, మరియా, దేవ దూతలు, హేరోదు రాజు, ముగ్గురు జ్ఞానులు, గొర్రెల కాపరులు వేషధారణలతో యేస్తు క్రీస్తు జన్మ వృత్తాంతం నాటికను ప్రదర్శించారు. ఎక్కువ మంది విద్యార్థులు మేరీ మాతా, క్రిస్మస్ తాతయ్య, గొర్రెల కాపరుల వేషధారణలలో విచ్చేసి ఆట, పాటలతో సందడి చేస్తూ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యినిలు మేరీ, శిరీష, రాణి, ప్రణీత, సునీత పాల్గొన్నారు.

బాలబాలికలు దేశభక్తిని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - పద్మనాభం: చిన్నతనం నుంచే బాల, బాలికలు దేశభక్తిని పెంపొందించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సంఘటనా మంత్రి ఎన్.మధుకర్ పేర్కొన్నారు. పద్మనాభం మండలంలో ఉన్న కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం జరిగిన వీర్ బాల దివస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ముందుగా జొరావర్ సింగ్ ఫతేసింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుకర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చిన్నతనం నుంచే దేశభక్తిని అలవర్చుకోవాలని, ఆ దిశగా జీవితంలో ముందుకు సాగి అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని

విద్యార్థులకు సూచించారు. అలాగే అత్యంత దేశభక్తిని ప్రదర్శించి దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఝాన్సీ లక్ష్మీబాయి, స్వామి వివేకానంద, రాణి రుద్రమదేవి, భగత్ సింగ్,చంద్రశేఖర్ ఆజాద్ వీరుల త్యాగాలను బాల్య దశ నుంచే గుర్తు చేసుకొని వారి బాటలో పయనించాలని కోరారు.

ఈ కార్యక్రమం సందర్భంగా వీర బాల దివస్ చరిత్రపై కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు, పద్మనాభం మండల బిజెపి అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పాలూరి కృష్ణారావు, మండల యువమోర్చా అధ్యక్షుడు హంస మహేష్, ఉపాధ్యక్షులు సిరపరపు వెంకట్రావు,గౌరీ రెడ్డి, మండల ప్రతినిధులు గెద్ద అప్పలనాయుడు, అప్పన్న, నరసింహారావు, కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏకేసీ కాలనీలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 40వ వార్డు ఏకేసీ కాలనీలో క్రీస్తు సేవా సంఘం సభ్యులు పాస్టర్ సుధాకర్, బర్నబాసు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ మాసం వచ్చిందంటే చాలాచోట్ల వీధులను కాంతివంతం చేస్తూ విద్యుత్ నక్షత్రాలు వెలుగుతుంటాయన్నారు. ఆకుపచ్చని చెట్లకు రంగురంగుల అలంకరణలతో ట్రీలు మెరుస్తుంటాయన్నారు. యేసయ్య ఆశీస్సులు అందరికీ ఉండాలని రానున్న 2025వ సంవత్సరం అందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఈ శీతాకాల సమయంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసుక్రీస్తు సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జాకీర్ హుస్సేన్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ ప్రపంచ ప్రఖ్యాత తబలా విద్వాంసులు కీర్తిశేషులు జాకీర్ హుస్సేన్‌కి గోపాలపట్నం కళాసేవా పీఠం ఘనంగా నివాళులర్పించింది. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు మాట్లాడుతూ తబలా విద్వాంసుడిగా ఎనలేని కీర్తి ప్రతిష్టలు సంపాదించి భారత దేశ సాంస్కృతిక ఔన్నత్యాన్ని ఇనుమడింపజేసిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. అధ్యక్షుడు గొరపల్లి బంగార్రాజు మాట్లాడుతూ తబలా విద్వాంసుడిగా పద్మవిభూషణ్ అవార్డు పొందిన ఏకైక వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు చందు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కొంతం నూకరాజేశ్వరరావు, గౌరవ సలహాదారులు తాండ్రంగి రామారావు, మిద్ది అప్పారావు, మాజీ అధ్యక్షులు గొరకల రామదాసు, లైబ్రేరియన్ నరసింహం, టి.రామచంద్రరావు, యల్లపు రమణారావు, భాస్కర్ పాణీగ్రాహి, అల్లు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ నగర ప్రజలకు క్రిస్మస్ శు భాకాంక్షలను తెలియ జేశారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినాన్ని అందరూ సకుటుంబంతో ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటు న్నామని తెలిపారు.

తర్లువాడలో లేగ దూడల ప్రదర్శన

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలంలోని తర్లువాడ గ్రామంలో మంగళవారం నిర్వహించిన లేగ దూడల ప్రదర్శనకు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి సౌజన్యంతో రాష్ట్రీయ గోకుల్ మిషన్ నిధులతో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగదూడలు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డి.రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్యం 60 శాతం రాయితీతో అందిస్తున్నా మన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎం జి ఎన్ఆర్ఈజీఎస్ క్రింద బహు వార్షిక పశుగ్రాసం పెంచుకోవాలని దానికి గాను 100% రాయితీ ఉందని పేర్కొన్నారు.

మండల ప్రజా పరిషత్ మజ్జి శారదా ప్రియాంక మాట్లాడుతూ నేటి లేగ దూడలే రేపటి పాడిపశువులని, వాటికి సకాలంలో నట్టల నివారణ మందులు వేసి, దూడలను శాస్త్రీయ యజమాన్యం ద్వారా పెంచడం వలన రైతుకు ఎంతో ఆర్థిక లాభం చేకూరుతుందని చెప్పారు. ఈ లేగ దూడల ప్రదర్శనకు 42 దూడపెయ్యలు వచ్చాయి. ఈ ప్రదర్శనకు హాజరైన ప్రతి రైతుకు బహుమతులు అందించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, తెలుగుదేశం నాయకులు అప్పారావు, మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు, సహాయ సంచాలకులు డాక్టర్.సజ్జ శ్రీనివాస్‌రావు, డాక్టర్ మాదీనా ప్రసాద్, డిఎల్‌డి పశువైద్యాధికారి డాక్టర్. సౌజన్య, ఆనందపురం మండలం పశువైద్యాధికారి డాక్టర్ పి.అనిల్ కుమార్ ఆనంద పురం పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (వెస్ట్), ముంబయి 400015, మహారాష్ట్ర. CIN No.: U65922MH2005PLC272501

సెక్యూరిటైజేషన్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఏదైతే, వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, దీని హెడ్ ఆఫీసు ముంబయి ద్వారా, దిగువ రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, విహెచ్ఎఫ్‌సిఎల్ నుండి వారిచే పొందిన రుణ సదుపాయాలను అసలు మరియు వడ్డీలను తిరిగి చెల్లింపుటలో డీఫాల్టైనంది మరియు సదరు సదుపాయం నాన్-పెర్ఫామింగ్ అసెట్స్‌గా మారినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి వారు గతంలో తెలిపిన వారి చిరునామాలకు నోటీసు జారీచేయబడినది, అయితే అది వెనుదిరిగినది మరియు దానికి సంబంధించిన బహిరంగ ప్రకటన రూపేన ఐందుమూలంగా మీకు తెలియజేయబడుచున్నది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు & రుణ ఖాతా నం.	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది & సమయం	తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ
పెట్ల నరసింహ మూర్తి (దరఖాస్తుదారు), పెట్ల వెన్నెల (సహ-దరఖాస్తుదారు), మాకిరెడ్డి సుజాత (సహ దరఖాస్తుదారు), HL0000000167414	11 నవంబర్, 2024 07 నవంబర్, 2024 నాటికి రూ. 23,89,042/- దానిపై తదుపరి వడ్డీ& చార్జీలు.	డోర్‌నెం.9-34-98, సర్వే నెం.129, వార్డ్ నెం.9, బ్లాక్ నెం.34, ఫ్లాట్ టి-8, 3వ అంతస్తు, కనిష్కరెసిడెన్సీ, నర్సీపట్నం గ్రామం మరియు మునిసిపాలిటీ, నర్సీపట్నం, నర్సీపట్నంమండలం, అనకాపల్లిజిల్లా, ఆంధ్రప్రదేశ్-531116, విస్తీర్ణం ఎక 33.33 చ.గజాలు లేదా 27.86 చ.మీ.లు, ఉత్తరం:బ్లాక్ నెం.9, 11 బొంతువారి ఇండ్లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, తూర్పు: గణపతిరాజు బంగార్రాజు ఇల్లు మరియు స్థలం, పడమర: పంచాయతీ రోడ్డు

నోటీసు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోబడుచున్నవి. పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎవరైతే వర్తించుదురో), రు నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది, విఫలం చెందిన పక్షంలో, ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.

సదరు నోటీసు సెక్షన్ 13(13) క్రింద కూడా ఇవ్వబడినదని దయచేసి గమనించగలరు మరియు రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారులు సదరు తాకట్టు ఆస్తిని విక్రయం/లీజు/బదిలీ చేయలేరని దయచేసి గమనించగలరు.

తేది: 25.12.2024
ప్రదేశం: విశాఖపట్నం

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.

కూటమి ప్రజా వ్యతిరేక విధానాలపై వైసీపీ పోరాటం

మాజీ ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్

విశాలాంధ్ర - పెందుర్తి: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన వైసీపీ పోరాడుతుందని ఆ పార్టీ పెందుర్తి నియోజక వర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం రాంపురం పార్టీ కార్యాలయంలో విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా ఈనెల 27న వైసీపీ చేపట్టిన ఉద్యమానికి సంబంధించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నాయకులు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఆ తర్వాత ప్రజలను అన్ని విధాలా మోసం చేస్తున్నారని విమర్శించారు. 15వేల కోట్లకు పైగా విద్యుత్ చార్జీలను ప్రజలపై మోపుతున్నారని మండి పడ్డారు. పింఛన్లు హామీ తప్ప మిగిలిన సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేసారని విమర్శించారు. ఉద్యోగులు నిరుద్యోగులు మహిళలు కార్మికులు కర్షకులను మోసం చేశారని దుయ్యబట్టారు. చంద్రబాబు ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎన్డీఏ పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యతిరాజుల నాగేశ్వరరావు, పార్టీ నాయకులు మెంట మహేష్, రాపర్తి మాధవరావు, బోకం రామునాయుడు, మధుప్దా అంజి ఉగ్గిన కనకరాజు, గోవింద్, గొరపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తిలో సీపీఎం బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - పెందుర్తి: సిపిఎం పార్టీ విశాఖ జిల్లా 24వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ పెందుర్తి రైతు బజార్ నుండి పెందుర్తి జంక్షన్ వరకు, అలాగే వేపగుంట, గోపాలపట్నం పెట్రోల్ బంక్ నుండి ఎన్ఏడి కొత్త రోడ్డు వరకు ఆ పార్టీ శ్రేణులు బైక్ యాత్ర నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో సిపిఎం గోపాలపట్నం జోన్ కార్యదర్శి బి.జగన్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ విశాఖ జిల్లా 24వ మహాసభలు డిసెంబర్ 28, 29 తేదీల్లో మొట్టమొదటిసారి పెందుర్తి మండలం సుజాతనగర్‌లో జరుగుతాయని వివరించారు. ఈ సందర్భంగా కార్మిక కష్టజీవుల సమస్యలు పరిష్కారం చేయాలని డిసెంబర్ 28న ఉదయం 10 గంటలకు పెందుర్తి జూనియర్ కాలేజ్ నుండి మహా ప్రదర్శన అనంతరం సుజాతనగర్లో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు కష్టజీవులు, కార్మికులు, ప్రజలు, విద్యార్థి యువజనులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇల్లు లేని పేదవారికి ఇల్లు కల్పించాలని, పెంచిన విద్యుత్ చార్జీలు నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించాలని, పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం చేయాలని, 22 ఏ భూ సమస్య పరిష్కారం చేయాలని, 296, 388 జీవోలు ప్రకారం రిజిస్ట్రేషన్ వెంటనే చేయాలని, అందరికీ నాణ్యమైన విద్య అందించాలని, మహిళలపై దాడులు అరికట్టాలని, మౌలిక సౌకర్యాలు రోడ్లు కాలువలు మంచినీళ్ల కల్పించాలని, బిల్డింగ్ వర్కర్స్‌కు సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలని, తోపుడు బండ్ల కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని సభలో చర్చిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బి.రమణి, బి. వెంకటరావు, జోన్ నాయకులు జక్కన సత్యనారాయణ, అప్పలనాయుడు, ప్రభుదేవ రాజు, శ్రీనివాసరావు, అన్నపూర్ణ, లక్ష్మి, ముత్యాలమ్మ, అప్పలనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధానంలో అన్నప్రసాద వితరణ

విశాలాంధ్ర - భీమిలి: శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధానంలో నిత్యం జరుగుతున్న మహా నిత్యాన్నదాన ప్రసాధవితరణలో భాగంగా శబరిమలై అయ్యప్పస్వామి దేవాలయం ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ వారికి విరాళంగా సుమారు తొమ్మిది లక్షల యాభై వేల రూపాయలు విలువైన 18 రకాలు 2 టన్నులు వివిధ రకాల పచ్చళ్ళను పొడులును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం మంగళగిరి నియోజకవర్గం చిర్రావూరు గ్రామానికి చెందిన విజయ పికెల్స్ అధినేత కాటూరి రాము సోమవారం ఉదయం శబరిమలై శ్రీ అయ్యప్ప స్వామి వారి సన్నిదాన అన్నదాన మండపంలో ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ ఎక్జిక్యూటివ్ అధికారి శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా,భీమిలి నియోజకవర్గం తగరపువలస ప్రాంతానికి చెందిన శ్రీ మణికంఠ స్వీట్స్ బేకరీ అధినేత గురుస్వామి అధిమూలం నాగరాజు, విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం మండలం లక్ష్మీపురం శ్రీ శ్రీ శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం ధర్మకర్త గురుస్వామి డా: గాదు తాతినాయుడు, స్వామి గురుస్వామి రోనంకి రవినాగేశ్వరరావు,

బుదుమూరు చంద్రశేఖర్, బగాది లక్ష్మణరావు, కోటమహంతి గోవిందరావు, బొడ్డేపల్లి శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు అనకాపల్లి పరిసర ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్ 7 అనకాపల్లి పరిధిలో తుంపాల పంప్ హౌస్ నుండి అనకాపల్లిలో వివిధ ప్రాంతాలకు వెళ్లే పైపులైను లీక్ అయినందున బుధవారం అనకాపల్లి ప్రాంతాలలో ప్రజలకు తాగునీటికి అంతరాయం కలుగుతుందని నీటి సరఫరా విభాగం కార్య నిర్వహక ఇంజనీరు మురళీకృష్ణ మంగళవారం తెలిపారు. అనకాపల్లి పరిధిలోని ఉన్న 6 రిజర్వాయర్లకు మంచినీరు అందించే ప్రధాన పంపి లైన్ 600 ఎమ్.ఎమ్ సైజు గల పి.ఎస్.పి. పైపులైను లీక్ అయినందున దానిని మరమ్మతులు చేయు నిమిత్తం డిసెంబర్ 25 తేదీ గురువారం అనకాపల్లి పరిసర ప్రాంతాలకు తాగునీరు సరఫరా నిలిపివేయబడునని కార్యనిర్వాహక ఇంజినీరు తెలిపారు. కావున తాగునీటి సరఫరాకు కలుగు అంతరాయానికి చింతిస్తూ జీవీఎంసీ కమిషనర్ తరఫున నగర ప్రజలు సహకరించవలసిందిగా కోరడమైనది. తాగునీరు అంతరాయమునకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా అవసరమగు ప్రాంతాలకు నీటి సరఫరా చేయబడునని కార్యనిర్వాహక ఇంజనీరు తెలిపారు. డిసెంబర్ 26 గురువారం యధావిధిగా నీటి సరఫరాను పునరుద్ధరించి సరఫరా చేయబడుతుందని ఆయన తెలిపారు.

ఎ.ఓ. స్మిత్ ఎలిగెన్స్ నియో

సిరీస్ వాటర్ హీటర్ల విడుదల

విశాలాంధ్ర/విశాఖపట్నం: వాటర్ హీటింగ్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్రొడక్ట్స్‌లో అగ్రగామిగాఉన్న ఎ.ఓ. స్మిత్ వర్టికల్, హారిజాంటల్ మోడళ్లలో అందుబాటులో ఉన్న ఎలిగెన్స్ నియో సిరీస్ అనే సరికొత్త వాటర్ హీటర్లను భారత్‌లో విడుదల చేసింది. ఈ ప్రీమియం వాటర్ హీటర్ కాంపాక్ట్ బాడీని కలిగి ఉంది, ఇది బాత్రూమ్ సౌందర్యాన్ని పెంచడానికి రూపొందింది. అదే సమయంలో దాని సొగసైన డిజైన్‌తో మెరుగైన పనితీరును అందిస్తుంది. పేటెంట్ పొందిన బ్లూడైమండ్ గ్లాస్-లైన్డ్ ట్యాంక్, గ్లాస్ కోటెడ్ ఇన్కోలోయ్ హీటింగ్ మూలకాన్ని ప్రదర్శిస్తున్న ఈ కొత్త శ్రేణి వాటర్ హీటర్లు కఠినమైన నీటిపరిస్థితులలో కూడా ఎక్కువకాలం జీవించడానికి, సహాయపడటానికి రెండురెట్లు తుప్పు నిరోధకతను అందిస్తాయి. అనేక ఫస్ట్-ఇన్-కేటగిరీ ఫీచర్లతో వచ్చిన ఎలిగెన్ నియో సిరీస్, బిఇఇ 5-స్టార్ రేటింగ్, శక్తిఖర్చులను తక్కువగా ఉంచుతూ గరిష్ట వేడినీటి అవుట్ పుట్‌ను అందిస్తుంది.

ఏపీ, తెలంగాణలో ఎంఎస్ఎంఈలకు

శ్రీరామ్ ఫైనాన్స్ పెద్ద ఎత్తున రుణాలు

విశాలాంధ్ర - విశాఖపట్నం: శ్రీరామ్ గ్రూప్‌లో ప్రతిష్టాత్మక కంపెనీగా ఉన్న శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గత ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తన ఎంఎస్ఎంఈ లోన్ పోర్ట్‌ఫోలియోలో గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. సెప్టెంబర్ 2024 నాటికి, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీరామ్ ఫైనాన్స్‌కి చెందిన అన్ని ఎంఎస్ ఎంఈల నిర్వహణ ఆస్తుల (ఏయూఎం) విలువ రూ.4,907.89 కోట్లుగా ఉండగా, తెలంగాణాలో ఆ విలువ రూ.4,666.20 కోట్లుగా ఉంటోంది. శ్రీరామ్ ఫైనాన్స్‌కి చెందిన ఎంఎస్ఎంఈ ల మొత్తం ఏయూఎం విలువ సెప్టెంబర్ 30, 2024 నాటికి రూ. 32,299.68 కోట్లుగా ఉంది.

సంస్థ పూర్తిస్థాయి వ్యాపారానికి సంబంధించిన మొత్తం ఏయుఎం రూ. 2,430,42.55 కోట్లుగా ఉండగా, అందులో ఈ వాటా 13.29 శాతం వాటాగా ఉంది.

27న విద్యుత్తు మోతపై వైసీపీ పోరుబాట

- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: కరెంటు చార్జీల బాదుడుపై ఈనెల 27వ తేదీన అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు వైసీపీ పోరుబాటను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆశీల్‌మెట్ట కార్యాలయంలో మంగళవారం ఉదయం దక్షిణ వైసీపీ శ్రేణులు కార్యకర్తలతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ముందుగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలపై వేలకోట్ల రూపాయలు విద్యుత్ భారం మోపుతున్న కూటమి ప్రభుత్వంపై నిరసన గళం వినిపిం చాలన్నారు. మన నియోజకవర్గంలో విద్యుత్ శాఖ అధికారుల కార్యాలయం వద్ద ప్రజల తరఫున ప్రజలతో కలిసి నిర్వహిస్తున్న భారీ ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. అనంతరం అధికారులకు కరెంటు చార్జీలు తగ్గించాలని కోరుతూ వినతిపత్రం అందజేస్తామని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి కొండ రాజీవ్ గాంధీ, కార్పొరేటర్లు తోట పద్మావతి, చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్ అమ్మాజీ, వైసీపీ శ్రేణులు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల భరత్, సకల భక్తుల ప్రసాద్, దక్షిణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు, కనకరెడ్డి, దశమంతల మాణిక్యాలరావు, బాపూఆనంద్, ముట్టబతుల రమేష్, కనకరెడ్డి, మసిపోగు రాజు,ముజీబ్ ఖాన్, ఎర్రమ్మా గుడి చైర్మన్ లండ రమణ, లింగం శ్రీను,దశమంతలు చిన్ని, భాను, వసర్ల బుజ్జి, బోర శ్రీనివాస్ రెడ్డి, సాగర్, బేవార మహేష్, కోన శంకర్, తాడి రవి తేజ, కోరాడ సురేష్, బుల్లెట రవి, వాసుపల్లి రాజు, అక్బర్ పాల్గొన్నారు.

విశాఖకు పి.ఆర్.ఎస్.ఐ.జాతీయ అవార్డుల పంట

విశాఖపట్నం చాప్టర్ సభ్యులను అభినందించిన నగర మేయర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డ్స్ జాతీయ స్థాయిలో వివిధ కేటగిరీలలో జీవీఎంసీతో కలిపి నగరంలో గల పలు సంస్థలకు జాతీయ అవార్డులను దక్కించుకోవడం అభినందనీయమని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె జీవిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో విశాఖపట్నం పి.ఆర్.ఎస్.ఐ. సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఏ నగరంలోనైనా ఆ నగర అభివృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు, సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను చైతన్యం పరిచేలా ప్రజా అవగాహన దిశగా చేపట్టిన కార్యక్రమాలు నగర భవిష్యత్తుకు ఎంతో దోహదం పడతాయని, ఆ దిశగా విశాఖ నగరం అభివృద్ధికి సహకరిస్తూ విశాఖ నగరాన్ని ఉత్తమ నగరంగా, అతి సుందరంగా ,పరిశుభ్ర నగరంగా ప్రపంచ దేశాలకు దిక్సూచిగా సూచిస్తూ విశాఖ నగరంలో గల జీవీఎంసీతో కలిసి పలు సంస్థలు చేస్తున్న కార్యక్రమాలకు పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా 2024 జాతీయస్థాయిలో రాయపూర్ లో జరిగిన 46వ ఆల్ ఇండియా పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ నందు వివిధ కేటగిరీలలో దక్కిన 11 అవార్డులు విశాఖ నగరాన్ని సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డులన్ని విశాఖ నగర ప్రజలకే దక్కాయని భావించడం జరుగుతుందన్నారు. ఇటువంటి అవార్డుల పంటకు విశాఖపట్నం పిఆర్ఎస్ఐ చాప్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాల నుండి హాజరైన పిఆర్ఎస్ఐ సభ్యులు కంటే విశాఖపట్నం నుండి అధికంగా పిఆర్ఎస్ఐ సభ్యులు హాజరైనందుకు గాను హైయెస్ట్ పార్టిసిపేషన్ చాప్టర్ అవార్డ్ మరియు గత సంవత్సరంలో అధికంగా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను విశాఖపట్నం బెస్ట్ చాప్టర్ అవార్డు విశాఖ నగరానికి దక్కడం అభినందనీయమన్నారు. అలాగే జీవీఎంసీ ప్రజలకు అందిస్తున్న సేవల్లో నగర అభివృద్ధి దిశగా ప్రజలను చైతన్యం పరుస్తూ వారికి అవగాహన కార్యక్రమాలను చేపట్టినందుకుగాను "ఉత్తమ ప్రజా అవగాహన కార్యక్రమం" (బెస్ట్ పబ్లిక్ అవేర్నెస్ ప్రోగ్రాం) కేటగిరిలో అవార్డును జీవీఎంసీ సొంతం చేసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేసారు. అలాగే కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ 2 అవార్డులను, శంకర్ ఫౌండేషన్ ఒక అవార్డును, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ 4 అవార్డులను, జెడి ఫౌండేషన్ కు ఒక అవార్డును, అలాగే లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు కొల్లూరు రామారావుకు దక్కడం చాలా సంతోషమని, అందరికీ ప్రత్యేకమైన నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ప్రతి ఏటా మరిన్ని జాతీయస్థాయిలో అవార్డులను అన్ని సంస్థలు అందుకోవాలని ఆశిస్తున్నానన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, పిఆర్ఎస్ఐ సెక్రటరీ జనరల్ మరియు స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ డాక్టర్ పి.ఎల్.కె.మూర్తి, పిఆర్ఎస్ఐ విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ మరియు హెచ్పీసీఎల్ మాజీ పిఆర్ఓ కాళీ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - పద్మనాభం: రవీంద్రభారతి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుని, ఎంతో పవిత్రంగా భావిస్తారని, జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటినా కరుణామయుడుగానూ, దయామయుడుగానూ ప్రపంచంలోని క్రైస్తవులతో ఆరాధనలను అందుకుంటున్నాడని, మనము వెన్నవంటి మనసు, తేనె వంటి పలుకు, వెన్నెల వంటి చూపు జీసస్ నుండి నేర్చుకోవాలని, అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు, చిన్నారులకు నా ఆశీస్సులు అని రవీంద్రభారతి పాఠశాలల చైర్మన్ యం.యెస్.మణి తెలియజేశారు. వేల ఏళ్ల కిందట రోమ్ సామ్రాజ్యాన్ని ఆగస్టస్ సీజర్ పాలించే సమయంలో రోమన్ సామ్రాజ్యంలోని నజరేతు పట్టణంలో ఉండే మేరీతో జోసెఫ్‌కు పెళ్లి కుదిరింది. ఒక రోజున మేరీకి గాబ్రియేల్ అనే దేవదూత కలలో కనబడి 'ఓ మేరీ! నీవు దైవానుగ్రహం పొందావు. కన్యగానే గర్భం దాల్చి ఓ కుమారునికి జన్మనిస్తావు.. అంతే కాదు పుట్టే బిడ్డకు ఏసు అని పేరు పెట్టాలని, అతడు దేవుని కుమారుడు' అని తెలియజేసింది. ఏసు అంటే రక్షకుడు అని అర్థం అని నార్త్ ఆంధ్రా జోనల్ ఇన్చార్జ్ యన్.వెంకటేష్ అన్నారు.ఆకాశం నుంచి ఒక దేవదూత దిగి వచ్చి ఈ రోజు బెత్లెహెమ్‌లోని ఓ పశువుల పాకలో లోక రక్షకుడు పుట్టాడు, ఆయనే మీ అందరికీ ప్రభువు... మరియు మన జీవితాలలో జరిగే అన్నిటినుండి మంచిని తీసుకుని రావడానికి దేవుడు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నాడని సీ.జీ.యం జీ.ఆర్.వసంత అన్నారు.ఒక పసికందు గుడ్డల్లో చుట్టి, పశువుల తొట్టిలో అమ్మ పొత్తిళ్లలో పడుకుని ఉంటాడని, ఇవే మీకు ఆనవాళ్లని, అతడే లోకరక్షకుడు' అని చెప్పారు. గొర్రెల కాపర్లతో ఈ విషయం గురించి చెబుతుండగానే ఆ ప్రాంతమంతా ఆకాశం నుంచి దిగివచ్చిన దేవదూతలతో నిండిపోయిందని పాఠశాల ప్రిన్సిపాల్ మంగలక్ష్మి అన్నారు. కార్యక్రమములో డీన్ ఉమామహేష్ ,ఉపాధ్యాయులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.చిన్నారులు ధరించిన శాంతా క్లాజ్,మేరీ,జోసెఫ్ వేషధారణలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

సీజన్ 8లో ఏషియన్ పెయింట్స్ వేర్ ది హార్ట్ ఈజ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: సీజన్ 8లో ఏషియన్ పెయింట్స్ వేర్ ది హార్ట్ ఈజ్ ప్రముఖ బాలీవుడ్ నటి తాప్సీ ఇంటి తలుపు తట్టింది. సంస్కృతి, సృజనాత్మకత, ఆత్మీయతతో కూడిన తాప్సీ ఇంట్లోకి అడుగు పెట్టడం జరిగింది. ఆ ఇంట్లో ప్రతి మూల ఎంతో అందంగా తీర్చిదిద్దబడింది.

చూడటానికి రెండు కళ్లు చాలవు, అంత బాగుంటుంది. ఆ ఇంటిని చూస్తే మనస్సు ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. తెరపై ఎన్నో పాత్రలతో ప్రేక్షకుల మనస్సు దోచుకున్న ఆమె తన ఇంటిని తన వ్యక్తిత్వానికి అనుగుణంగా తీర్చిదిద్దారు. ఈ ఇల్లు ఆమె వ్యక్తిత్వాన్ని అద్భుతంగా ప్రతిబింబిస్తుంది. తాప్సీ సృజనాత్మకతతో ప్రేరణ పొందిన వారికి ఏషియన్ పెయింట్స్ వేర్ ద హార్ట్ ఇస్ BeautifulHomes.comలో ఒక స్టైల్ గైడ్ అందిస్తుంది.

వెంకటాద్రి క్షేత్రంలో 8వ రోజు ధనుర్మాస ఉత్సవాలు

విశాలాంధ్ర - పెందుర్తి : ఉత్తరాంధ్ర తిరుపతి పెందుర్తి వెంకటాద్రి పై ధనుర్మాస ఉత్సవాలు 8వ రోజు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు మహర్తి రామానుజాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు మంగళవారం ఉదయం 4.30 గంటలకు స్వామివారిని మేల్కొల్పి, అనంతరం తనయ విన్నపం చేసి హారతి చేశారు. సేవకాలం, శాత్తుమొరై, తిరుప్పావై పారాయణం, ప్రవచనాలు చెప్పి ప్రసాదాలు స్వామి వారికి నివేదన చేసారు. అనంతరం భక్తులకు తీర్థ గోష్ఠి, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతిరోజు ఉదయం 4 . 30 నుండి సేవా కార్యక్రమాలు ఉంటాయని, కొండ దిగువ నుండి ఆలయం వరకు ఉచిత వాహన సదుపాయం ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు రామానుజాచార్యులు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు.